నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
27 నవంబర్ 2024
పేజీలు 8




# యూజీసీ-నెట్-2024

**మీరు ప్రతిష్ఠాత్మక సంస్థల్లో జేఆర్ఎఫ్ సాధించాలనుకుంటున్నారా? అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు అర్హత సాధించాలనుకుంటున్నారా? పీహెచ్‌డీ చేయాలనుకుంటున్నారా? అయితే వీటన్నింటి సమాహారమే.. ఇటీవల విడుదలైన యూజీసీ-నెట్-2024. ఈ ప్రకటన వివరాలు సంక్షిప్తంగా....**



## యూజీసీ-నెట్ డిసెంబర్ - 2024

- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)– నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)ను ఏటా జూన్, డిసెంబర్‌లో నిర్వహిస్తారు. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుంది. జేఆర్ఎఫ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల అర్హతకు, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

## ఎవరు అర్హులు ?

- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, థర్డ్ జెండర్, ఓబీసీ–ఎన్‌సీఎల్ కేటగిరీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైతే సరిపోతుంది.

**వయస్సు:** 2025, జనవరి 1 నాటికి 30 ఏండ్లు మించరాదు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు గరిష్ఠ వయోపరిమితి లేదు.

## సబ్జెక్టులు

- మొత్తం 85 సబ్జెక్టులు. అవి.. అడల్ట్ ఎడ్యుకేషన్, ఆంత్రోపాలజీ, అరబ్ కల్చర్ అండ్ ఇస్లామిక్ స్టడీస్, అరబిక్, ఆర్కియాలజీ, కామర్స్, క్రిమినాలజీ, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎలక్ట్రానిక్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, ఫోరెన్సిక్ సైన్స్, జాగ్రఫీ, హిస్టరీ, హిందీ, హోమ్ సైన్స్, ఇండియన్ కల్చర్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, లింగ్విస్టిక్స్, మ్యూజిక్, ఫిలాసఫీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, యోగా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆయుర్వేద బయాలజీ తదితరాలు

## నెట్ రాస్తే....

- జేఆర్ఎఫ్‌కు ఎంపికైతే ఫెలోషిప్ లభిస్తుంది. వీరు పరిశోధనలు చేయవచ్చు
- పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు
- విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కాలేజీ స్థాయిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు అర్హులు

**పరీక్ష విధానం**

- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఇది
- పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి
- రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి
- పేపర్–1లో 50 ప్రశ్నలు. 100 మార్కులు.
- పేపర్–1లో రీజనింగ్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, డైవర్జెంట్ థింకింగ్, జనరల్ అవేర్‌నెస్‌పై ప్రశ్నలు ఇస్తారు
- పేపర్–2లో అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్టుపై ప్రశ్నలు ఇస్తారు

## ఉత్తీర్ణత మార్కులు

- జనరల్ అభ్యర్థులకు వారు పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి కనీసం 40 శాతం మార్కులు సాధించాలి. రిజర్వ్‌డ్ కేటగిరీ వారు కనీసం 35 శాతం మార్కులు స్కోర్ చేయాలి.

### ముఖ్యతేదీలు




- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 10
- **పరీక్షతేదీలు:** 2025, జనవరి 1 నుంచి 19 వరకు
- **రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్
- **వెబ్‌సైట్:** https://ugcnet.nta.ac.in